***సంచిక 15***

DeKalb కౌంటి స్కూల్ డిస్ట్రిక్ట్ కుటుంబానికి శుభాకాంక్షలు,

గత సోమవారం, DeKalb కౌంటి విద్యా బోర్డుకు (BOE) నేను ఒక నవీకరణను సమర్పించాను. ముఖాముఖి అభ్యాసానికి తిరిగి రావడానికి మా ప్రణాళికలో మేము ఎక్కడ ఉన్నాము అనే దానిపై ఈ చర్చ కేంద్రీకృతమై ఉండినది.

సమావేశంలో, DeKalb కౌంటిలో COVID-19 యొక్క కమ్యూనిటి వ్యాప్తి మా సిబ్బంది, ఉపాధ్యాయులు, మరియు విద్యావేత్తలు ముఖాముఖి బోధనకు తిరిగి రాగల్గినంతగా తగ్గలేదు అని నేను BOE తో పంచుకున్నాను. డిస్ట్రిక్ట్ గత కొన్ని నెలలుగా అనుగుణముగా తెలియబరచిన విధంగా, మా పునఃప్రారంభ ప్రణాళికలో తరువాతి దశకు వెళ్ళడానికి మా అత్యావశ్యక ప్రమాణం, కమ్యూనిటి వ్యాప్తి స్థాయిలు 14 రోజుల సగటుపై 100,000 వ్యక్తులకు 100 కేసులకన్నా తక్కువకు పడిపోవాలి. మరలా, మా విద్యార్థుల మరియు సిబ్బంది భద్రత అత్యంత ముఖ్యమైనదని నిర్ధారించే మా ప్రణాళిక నుండి మేము ఎప్పుడూ వైదొలగలేదు.

క్రియాశీలకంగా స్కూల్ నిర్ణయం-తీసుకొనే ఇంఫోగ్రాఫిక్ కొరకు CDC విడుదల చేసిన సూచికలు

| సూచికలు | స్కూళ్ళలో వ్యాప్తి యొక్క అతి తక్కువ ప్రమాదం | స్కూళ్ళలో వ్యాప్తి యొక్క కొద్ది ప్రమాదం | స్కూళ్ళలో వ్యాప్తి యొక్క మధ్యస్థ ప్రమాదం | స్కూళ్ళలో వ్యాప్తి యొక్క అధిక ప్రమాదం | స్కూళ్ళలో వ్యాప్తి యొక్క అత్యధిక ప్రమాదం |
|---|---|---|---|---|---|
| గత 14 రోజులలో* 100,000 వ్యక్తులకు నమోదైన కొత్త కేసుల సంఖ్య | <5 | 5 నుండి <20 | 20 నుండి <50 | 50 నుండి ≤ 200 | >200 |
| గత 14 రోజులలో** సానుకూలమైన RT-PCR పరీక్షల శాతం** | <3% | 3% నుండి <5% | 5% నుండి <8% | 8% నుండి ≤ 10% | >10% |
| 5 ముఖ్య ఉపశమన వ్యూహాలను అమలు చేయడంలో పాఠశాల యొక్క సామర్థ్యం:<br>• మాస్కులను ఎల్లప్పుడూ మరియు సరిగా ఉపయోగించడం<br>• వీలైనంత అధికంగా సామాజిక దూరాన్ని పాటించడం<br>• చేతి పరిశుభ్రత మరియు శ్వాసించే మర్యాద<br>• శుభ్రపరచడం మరియు క్రిమిసంహరణ<br>• స్థానిక ఆరోగ్య శాఖ సహకారంతో సంపర్కంలో వచ్చిన వారి జాడ తీయుట | అన్ని 5 వ్యూహాలు సరిగా మరియు అనుగుణ్యంగా అమలు చేయబడినవి | అన్ని 5 వ్యూహాలు సరిగా అమలు చేయబడినవి కాని అనుగుణ్యంగా లేవు | 3-4 వ్యూహాలు సరిగా మరియు అనుగుణ్యంగా అమలు చేయబడినవి | 1-2 వ్యూహాలు సరిగా మరియు అనుగుణ్యంగా అమలు చేయబడినవి | ఏ వ్యూహాలు అమలు చేయబడలేదు |

గత 14 రోజులలో కౌంటిలోని కొత్త కేసుల సంఖ్యను కూడి (లేదా ఇతర కమ్యూనిటి వర్గం) కౌంటిలోని జనాభాతో భాగించి(లేదా ఇతర కమ్యూనిటి వర్గం) దానిని 100,000తో హెచ్చించి *100,000 వ్యక్తులకు గత 14 రోజులలో నమోదైన కొత్త కేసుల సంఖ్యను లెక్కిస్తారు.

కొత్తగా నవీకరించబడిన ఈ మార్గదర్శకత్వాన్ని సమీక్షించడానికి మరియు మహమ్మారి సమయంలో సురక్షితమైన పాఠశాల కార్యకలాపాల కోసం ఉత్తమ పద్ధతులను ఏర్పాటు చేయడానికి నేను DCSD COVID-19 వైద్య సలహా బృందంతో కలవడం కొనసాగిస్తాను. స్కూల్ పునఃప్రారంభానికి ముందు పారిశుద్ధ్యం మరియు HVAC వ్యవస్థల కోసం సరైన నిర్వహణ నియమాలు ఉన్నాయని నిర్ధారించడానికి మేము మా నిర్వహణ మరియు సౌకర్యాల బృందంతో చురుకుగా పని చేస్తున్నాము.

COVID-19 పునఃప్రరంభ టాస్క్ ఫోర్స్ DeKalb కౌంటి మరియు Georgia కొరకు ప్రస్తుత డేటా ధోరణిని పర్యవేక్షించడానికి GDPH యొక్క వెబ్ సైట్ ను రోజూ మధ్యాహ్నం 3:00 గంటల తరువాత పరిశీలిస్తుంది. డిస్ట్రిక్ట్ డేటాను లెక్కించదు లేదా GDPH నివేదిస్తున్న డేటా గురించి అంచనాలు చేయదు. మీరు సమాచారాన్ని పొందాలనుకుంటే, ఈ అంచెలను అనుసరించండి:

1. ప్రస్తుత సమాచారాన్ని వీక్షించడానికి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల తరువాతhttps://dph.georgia.gov/covid-19-daily-status-reportని సందర్శించండి.
2. Georgia యొక్క చిత్రపటాన్ని ప్రదర్శించే విభాగానికి స్క్రోల్ చేయండి.

3. రోజువారీ గణాంకాలను చూడటానికి DeKalb కౌంటీపై హోవర్ చేయండి.
4. మీరు చారిత్రక డేటాను చూడాలనుకుంటే, క్యాలెండర్ డ్రాప్-డౌన్ మెనులో నెల మరియు రోజును ఎంచుకోవడం ద్వారా మీరు తేదీని మార్చవచ్చు.

**కమ్యూనిటి కలయిక**

DeKalb PTAల కౌన్సిల్ శీతాకాలపు వర్చువల్ సమావేశానికి మరియు ప్రధానోపాధ్యాయుల టౌన్ హాల్ కు హాజరైన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు. మీ ప్రతిపుష్టి మరియు పారదర్శకత అమూల్యమైనవి మరియు మా సిబ్బందిని మరియు విద్యార్థులను ఎలా సురక్షితంగా ఉంచాలనే దానిపై చర్యలను పంచుకోవడానికి మేము మరిన్ని వర్చువల్ కలయికలను కొనసాగిస్తాము. అధికంగా, మా కమీషనర్లు Ms. Amanee Salahuddin మరియు ఆమె Flat Rock ఎలిమెంటరి లోని మొదటి-తరగతి విద్యార్థులకు, వారి శ్రమకు మరియు మా విద్యావేత్తల కొరకు గల నిబద్ధతకు ప్రత్యేక కృతజ్ఞతలు.

**ఆడిట్ చేసిన ఆర్థిక నివేదికలు**

2018 మరియు 2019 ఆర్థిక సంవత్సరాల మా  ఆడిట్ ఆర్థిక నివేదికలను డిస్ట్రిక్ట్ అందుకొన్నదని పంచుకోవడానికి నేను సంతోషిస్తున్నాను. నివేదికలు డిస్ట్రిక్ట్ ఆర్థిక కార్యకలాపాలపై నిర్దిష్టమైన, మార్పులేని అభిప్రాయాన్ని పంచుకున్నాయి. డిస్ట్రిక్ట్ యొక్క ఆర్థికవ్యవస్థలో పారదర్శకతను అందించడానికి మా అంతర్గత ఆడిట్ మరియు నివేదింపు ప్రక్రియలను మెరుగుపరచడం నాకు మరియు BOE కి గల ముఖ్యమైన ప్రాధాన్యత.




***తిరిగి రావడానికి ఇచ్చు ఫారం* ఆక్టోబర్ 9న మరియు ఆక్టోబర్ 21న పంపిణీ చేయబడినది**తద్వారా తల్లిదండ్రులు/సంరక్షకులు ప్రతి బిడ్డకు వారు ఇష్టపడే ఎంపికను ఎంచుకోవచ్చు. స్థానిక పాఠశాలలు విద్యార్థులను చిన్న సమూహాలుగా నిర్వహించడానికి హైబ్రిడ్ అభ్యాస సమయంలో తరగతి గదులలో సామాజిక దూర అవసరాలను నిర్వహించడానికి మరియు మూడవ దశ ప్రారంభమైనప్పుడు ఇంట్లో వాస్తవంగా నేర్చుకోవడం కొనసాగించే విద్యార్థుల కోసం ప్రణాళికలు వేయడానికి ప్రతిస్పందనలు అనుమతిస్తాయి. తిరిగి రావడానికి ఇచ్చు ఫారం ను నింపడానికి దయచేసి క్రింది లింక్ ను క్లిక్ చేయండి, ఇది మా ముఖ్య 15 భాషలలో కూడా అందుబాటులో ఉంది.

లింక్: https://dekalb.co1.qualtrics.com/jfe/form/SV_cO7CQFP10BWfwuF

మా COVID-19 ప్రతిస్పందన మరియు స్కూళ్ళ పునః ప్రారంభం గురించిన నవీకరణలను వారు ఎక్కడ పొందగలరని అనేక కుటుంబాలు విచారించాయని నాకు తెలుసు. మేము నవీకరణలను అందించే వివిధ మార్గాలను వివరించే ఈ వనరు ను తప్పకుండా సమీక్షించండి. వారి ప్రాథమిక భాష ఆంగ్లం రాని తల్లిదండ్రులకు మేము సంప్రదించేందుకు తర్జుమా ఎంపికలను మరియు ఇష్టమైన భాషను ఎంచుకునే సామర్థ్యం కూడా మా స్కూల్ మెసెంజర్ టూల్‌లో అందిస్తాము.

## పిల్లలకు కొత్త ఛాంపియన్‌లు

ఈ వారం చేరిన మా కొత్త జట్టు సభ్యులకు (ముఖ్య ఆపరేటింగ్ అధికారి, మరియు ముఖ్య విత్త అధికారి మరియు కమ్యూనిటి సాధికారత, ఆవిష్కరణ మరియు భాగస్వామ్యాల ఉప పర్యవేక్షకుడు) ఆహ్వానం. అక్టోబర్ 15, గురువారం నాడు వారు తమ బృందాలకు అధికారికంగా పరిచయం చేయబడ్డారు, మరియు మమ్మల్ని ముందుకు మరియు పైకి తీసుకెళ్లడానికి వారిని చేర్చుకోనడానికి మేము సంతోషిస్తున్నాము.

## మా విద్యావేత్తలు

Au'Niyah ప్రస్తుతం Miller Grove యొక్క పాక కళల కార్యక్రమంలో భాగం. గత వారం DeKalb కౌంటీ నిధుల సేకరణ విందులో పాల్గొనడానికి ఆమెను ఆమె బోధకుడు మరియు Georgia యొక్క హాస్పిటాలిటీ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (HEFG) ఎంపిక చేసారు. Au'Niyah కు DCSD ప్రాతినిధ్యాన్ని చాలా చక్కగా వహించినందుకు మరియు పాక కళల కార్యక్రమంలో మీ నిరంతర నైపుణ్యతకు ధన్యవాదాలు. ముందు బాట!

అక్టోబర్ 14న, మా 10 మరియు 11 వ తరగతి విద్యార్థులకు PSAT/NMSQT తీసుకునే అవకాశం ఉందని కూడా నేను చెప్పాలనుకుంటున్నాను. విజయవంతమైన నిర్వహణ కోసం పాల్గొన్న విద్యావేత్తలు, పాఠశాల నాయకులు మరియు పరీక్షా పరిశీలకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. నమోదు చేయబడిన విద్యార్థులందరికి త్రోవను నిర్ణయించి మరియు ప్రతి పాఠశాలలో విద్యార్థులను సురక్షితంగా తెచ్చి, తిరిగి దింపినందుకు మా రవాణా విభాగానికి మేము కృతజ్ఞతలు తెలియజేయదలచాము. నమోదు చేయబడిన విద్యార్థుల కొరకు అక్టోబర్ 29న రెండవ PSAT/NMSQT పరిపాలన ఉంటుంది. PSAT/NMSQT యొక్క సురక్షిత మరియు సఫలీకృత 2వ నిర్వహణకు మేము ఎదురు చూస్తాము.

మేము అభివృద్ధి చెందుతున్న మా విద్యా సంవత్సరంలో పయనిస్తున్నప్పుడు మీ నిరంతర సహనానికి మరియు దయకు నేను నిజంగా కృతజ్ఞుడను. ఎప్పటిలా, నేను మా విద్యావేత్త భద్రత మరియు విద్యా సమర్థతకు పూర్తిగా కట్టుబడి ఉన్నాను.

మీ #1 చీర్ లీడర్,

Cheryl Watson-Harris